## క్లుప్తంగా

### వైఎస్సార్ సీపీని గెలిపించండి

- ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ సతీమణి దుర్గ అభ్యర్థన

**కుప్పం:** సార్వత్రిక ఎన్నికల్లో తన భర్త భరత్‌కు ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇచ్చి వైఎస్సార్ సీపీని గెలిపించాలని దుర్గ కోరారు. శనివారం మున్సిపాలిటీలోని తంబిగానిపల్లెలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఐదేళ్ల నుంచి కుప్పంలో నివసిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న భరత్‌ను ఆదరించాలని ఆమె కోరారు. ఇప్పటికే తమ కుటుంబం రెండు సార్లు ఓడిపోయి, మూడవసారి చంద్రబాబుతో తలపడుతున్నామని, జగనన్న చొరవతో కుప్పం అభివృద్ధి పథంలో పయనిస్తోందో గుర్తెరిగి ఈసారైనా గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలన్నా జగనన్న మరోసారి సీఎం అయితేనే సాధ్యమని, ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

### ముగిసిన ప్రచార ఘట్టం

- మొదలైన ప్రలోభాల పర్వం
- ఇక రాత్రి రాజకీయాలు మరూ

**పలమనేరు:** శాసనసభ, పార్లమెంటు సాధారణ ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచార పర్వం శనివారం సాయంత్రం ముగిసింది. ఇక, ఓటర్ల ప్రలోభాల పర్వానికి, రాత్రి రాజకీయాలకు తెరలేపారు. నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్లు పంపకాల్లో బిజీగా ఉన్నారు. ఇప్పటికే మాజీమంత్రికి చెందిన పీఆర్వోలు( బయటి వ్యక్తులు) సైతం ఎన్నికల వ్యవహారాల్లో పంపిణీ వ్యవహారాల్లో తలమునకలై ఉన్నట్టు తెలిసింది. ఇక్కడ వైఎస్సార్‌సీపీ, టీడీపీ, కాంగ్రెస్ బరిలో ఉన్నా ప్రధానంగా పోటీ టీడీపీ, వైఎస్సార్‌సీపీల మధ్యే ఉంటోంది.

**మద్యం ఖాళీ**

సోమవారం పోలింగ్ ముగిసే దాకా డ్రైడే పేరిట మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. దీంతో శనివారం మధ్యాహ్నానికే మందుబాబుల క్యూలతో పట్టణంలోని అన్ని దుకాణాల్లో సరుకు ఖాళీ అయింది. దీంతో దుకాణాలను మూతబడ్డాయి. ఇదే అదునుగా పట్టణానికి సమీపంలోని కర్ణాటక సరిహద్దుల్లోని మద్యం దుకాణాల్లో వ్యాపారం జోరందుకుంది. ఇక్కడి మద్యం బాబులు సరిహద్దు దాటి అక్కడ పూటుగా మద్యం సేవించి వస్తున్నారు.

### విద్య, వైద్యానికి ప్రాధాన్యత ముఖ్యం




పీపుల్స్ మేనిఫెస్టోను ఆవిష్కరిస్తున్న జేవీవీ నాయకులు

**పలమనేరు:** నాణ్యమైన ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, ఉద్యోగాలు, రైతులు, చేతివృత్తులను కాపాడేలా రాజకీయ పార్టీలు తమ వైఖరిని తెలియజేయాలని స్థానిక జేవీవీ కోరింది. ఆమేరకు జన విజ్ఞాన వేదిక పీపుల్స్ మేనిఫెస్టోను శనివారం ఆవిష్కరించారు. ప్రజలకు మేలు చేసే పార్టీలకే ఓటేయాలని, ఈ విషయంలో ఓటర్లు బాగా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు యుగంధర్‌బాబు, గిరిధర్‌మూర్తి, సీతారామయ్య, చైతన్య, సుదర్శనాచారి తదితరులు పాల్గొన్నారు.

### ఓటు వినియోగంపై ఉద్యోగుల ర్యాలీ



**చిత్తూరు అర్బన్:** భారతదేశ ప్రజాస్వామ్యపు పండుగలో ఓటర్లంతా తరలివచ్చి ఓటు వేయాలని చిత్తూరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటర్లంతా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ చిత్తూరు కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ, సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, మే 13న జరిగే ఎన్నికల్లో వీలైనంత ఎక్కువ పోలింగ్ శాతం నమోదు కావాలని చెప్పారు. గత ఎన్నికల్లో పట్టణ ప్రాంతంలో పోలింగ్ శాతం తక్కువ ఉందని, ఈ ఎన్నికల్లో గరిష్ట స్థాయిలో పోలింగ్ శాతం నమోదు అయ్యేలా ఓటర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. కమిషనర్ ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ ర్యాలీని ముందుకు నడిపించారు. ఓటు హక్కు ఆవశ్యకత, ప్రాధాన్యతను వివరిస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నగరపాలక ఉద్యోగులు, వార్డు కార్యదర్శులు నగరంలో మహావీర్ వంతెన మీదుగా గాంధీ కూడలి, ఎమ్మెస్సార్ సర్కిల్, దర్గా సర్కిల్, గిరింపేట సర్కిల్ నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వార్డు సచివాలయాల పరిధిలో స్థానిక వార్డు కార్యదర్శులు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామకృష్ణుడు, ప్రజారోగ్యశాఖ అధికారి డా.అనిల్ కుమార్ నాయక్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, నరసింహ, ఉద్యోగులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు

# హోరెత్తించిన అభిమానం




ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, (ఇన్‌సెట్) లడ్డుతో చేసిన మాలతో సత్కారం

- జనసంద్రమైన వి.కోట
- నోరెళ్లబెట్టిన తెలుగుతమ్ముళ్లు

**వి.కోట:** పట్టణంలో కనీవినీ ఎరగని రీతిలో వైఎస్సార్ సీపీ అభిమానులు ఎమ్మెల్యే వెంకటేగౌడ గెలుపు కోసం నిర్వహించిన ర్యాలీ తెలుగు తమ్ముళ్ల నోరెళ్లబెట్టేలా చేసింది. వేలాది మంది అభిమానులు, మహిళలు, యువత హాజరుకావడంతో పట్టణం జనసంద్రమైంది. ఈ ర్యాలీలో జయహో జగనన్న పాటలతో యువత నృత్యం చేస్తుంటే, మహిళలు సైతం వారికి తోడై అదుర్స్ అనిపించారు. తొలుత ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు వైఎస్సార్ సర్కిల్ నుంచి అశేష జనవాహిని నడుమ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండాతో, జగనన్న భిక్షతో పలమనేరు ఎమ్మెల్యేగా గెలిచిన అమరనాథరెడ్డి పార్టీ జంప్ అయి డబ్బుకు, పదవికి అమ్ముడు పోయారని విమర్శించారు. పరిశ్రమల శాఖ మంత్రిగా కోట్లు దండుకున్న ఆయన సొంత నియోజకవర్గానికి కనీసం ఒక్క పరిశ్రమనైనా తీసుకువచ్చారా? అని ప్రశ్నించారు. ప్రజలు ఆయన్ను నమ్మే పరిస్థితి లేదని, మళ్లీ ఇంటికి సాగనంపడం తథ్యమన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో తాను ప్రజల్లో ఒకడిగా ఉంటూ ప్రజల కష్టాలే తనవిగా భావించి పరిష్కరించాలని, అందుకే వీ.కోటలో ఇంతటి అపూర్వ ఆదరణ చూస్తున్నట్టు చెప్పారు. గతంలో వీ.కోటలో 20 ఏళ్లు టీడీపీ రాజ్యమేలిందని, అప్పుడు తెలుగు తమ్ముళ్లు జేబులు నింపుకోవడం తప్పితే చేసిందేమీ లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో ఎంత అభివద్ధి చేశామో, పట్టణంలో ఎన్ని కోట్లతో అభివద్ధి కార్యక్రమాలు చేశారో అందరికీ తెలుసని, అందుకే ధైర్యం ఓట్లు అడుగుతున్నట్టు చెప్పారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ, గతంలో ఎన్నికల ముందు 600 హామీలతో గద్దెనెక్కి బాబు తీరా అధికారంలోకి వచ్చాక వాటిని అటకెక్కించారని విమర్శించారు. ఆయన బూటకపు హామీలు నమ్మి టీడీపీకి ఓట్లేయరాదని కోరారు. లడ్డుతో చేసిన గజమాలను ర్యాలీలో క్రేన్ సాయంతో ఎమ్మెల్యేకు వేసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నేత సుభాష్‌చంద్రబోస్, గణేష్ యాదవ్, ఎంపీపీ యువరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్, రాష్ట్ర కార్యదర్శులు పీఎస్ నాగరాజు, ఎస్‌ఏ గౌస్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్‌రెడ్డి, తమీమ్‌ఖాన్, సింగిల్ విండో చైర్మన్లు శ్రీరాములరెడ్డి, గోపిరెడ్డి, నాయకులు ధవనంభక్త, ప్రతాప్ రెడ్డి, అబ్బూఖాన్, ఆంజనేయులు, చంద్రారెడ్డి, సయ్యద్ షామీర్, పూలనాగ, సుధాకర్‌రెడ్డి, కష్ణమూర్తి, సతీష్, భూపతి, ఖలీల్, జిలాని, మంజునాథ్ తతదితర నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ర్యాలీలో కార్యకర్తలు, అభిమానులు

# కుప్పం..అభివృద్ధిలో అగ్రపథం

- తాగు, సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత
- 'సాక్షి' ఇంటర్వ్యూలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణ రాఘవ జయేంద్ర భరత్



భరత్

**కుప్పం:** ''కుప్పం నియోజకవర్గంలో ఎలాంటి నీటి ప్రాజెక్టులూ లేవు. 4 దశాబ్దాలుగా తాగు, సాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎమ్మెల్యేగా తనను ప్రజలు ఎన్నికల్లో ఆశీర్వదిస్తే తొలి ప్రాధాన్యత నీటి సమస్యల్ని పరిష్కరించడమే లక్ష్యం. ముఖ్యమంత్రి జగనన్న ప్రత్యేక చొరవతో హంద్రీ–నీవా కాలువ పనులు పూర్తి చేశాం. పోలీస్, రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయడమే కాదు..కుప్పాన్ని మున్సిపాలిటీగా చేశాం..కేవలం ఐదేళ్ల పాలనలోనే ఇదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కుప్పంపై ప్రత్యేకశ్రద్ధతో చేసిన పనులు ఇవి. ఇక, ఇక్కడే 40 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న చంద్రబాబునాయుడు, 14 ఏళ్లు సీఎంగా ఉన్నా ఏరోజూ కుప్పం గురించి పట్టించుకోలేదని ప్రజలు వైఎస్సార్ సీపీ పాలనతో బేరీజు వేసుకుని భావిస్తున్నారు.'' అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణ రాఘవ జయేంద్ర భరత్ చెప్పారు. ఆయనతో 'సాక్షి' ఇంటర్వ్యూ.

- **ప్రశ్న : ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపిస్తే తొలుత మీరు ఏం చేస్తారు?**

**భరత్ :** మాదనపల్లె, యామనూరు వద్ద రెండు రిజర్వాయర్లకు, పాలారు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం పాలనా అనుమతులు మంజూరు చేసింది. కుప్పం మండలం మిట్టపల్లె వద్ద మంజుల మడుగులో 0.3 టీఎంసీ, రామకుప్పం మండలం కిల్లాకిపోడు వద్ద 0.9 టీఎంసీ నీటి నిల్వ కోసం రిజర్వాయర్ల నిర్మాణానికి కృషి చేస్తా.

- **ప్రశ్న: ఉద్యోగ, ఉపాధికి వలసలు పోతున్న యువత కోసం ఏం చేస్తారు?**

**భరత్:** మండలానికో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తాం. పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ఇప్పటికే చర్చించాను. ప్రతి మండల కేంద్రంలో గార్మెంట్స్ ఏర్పాటు చేసి యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తాం. బెంగళూరు, చెన్నై నగరాలకు వలస పోకుండా నివారిస్తాం. అంతేకాదు.. పోటీ పరీక్షలకు అంబేద్కర్ స్టడీ సెంటర్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కులాల యువతకు అవసరమైన శిక్షణ ఇస్తాం.

- **ప్రశ్న: విద్య, వైద్యపరంగా ఏమైనా చేయగలుగుతారా?**

**భరత్:** ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఇంజినీరింగ్ కళాశాల, మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తాం.దీంతో పాటు ద్రవిడ వర్శిటీ అభివృద్ధి చేసి, జిల్లాలోని అన్ని డిగ్రీ కళాశాలలకు ద్రవిడ వర్శిటీ గుర్తింపు తీసుకువస్తాం. నియోజకవర్గంలోని ఉర్దూ జూనియర్ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి అవసరం ఉన్నా చోట తమిళ మీడియంను ప్రారంభిస్తాం. ప్రతి మండల కేంద్రంలో 50 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేస్తాం.

- **ప్రశ్న: వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ కులస్తుల కోసం ఏమైనా ప్రణాళిక ఉందా?**

**భరత్:** అటవీ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ కులస్తులు సాగు చేస్తున్న భూములకు శాశ్వత భూహక్కు కల్పిస్తాం. కుల వృత్తులుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నా అన్ని సామాజిక వర్గాలకు పనిముట్లు ఉచితంగా పంపిణీ చేసి వారి ఆర్థికాభ్యున్నతికి కృషి చేస్తాం.

- **ప్రశ్న: మౌలిక వసతుల మాటేమిటి?**

**భరత్:** ప్రతి గ్రామానికి తారు రోడ్డు , వీధుల్లో సిమెంట్ రోడ్లు వేస్తాం. అర్హులందరికీ ఇంటి పట్టాలు, కాలనీ ఇళ్లు మంజూరు చేయిస్తాం.

- **ప్రశ్న: ప్రజలకు మీరు ఏం చెప్పదలిచారు?**

**భరత్:** జగనన్న కుప్పానికి ఎంతో చేశారు. కరోనా సమయంలో విపత్తు కాలంలో పూర్తిగా ప్రజలకు అండగా నిలిచి ఆదుకున్నాం. ప్రతిపక్షనేత ప్రాణభయంతో హైదరాబాద్‌లో ఉంటూ ముఖం చాటేశారు. ప్రజలు ఏ సమస్య వచ్చినా ఏ సమయంలో అయినా నన్ను కలవచ్చు. ఎమ్మెల్యేగా ఈసారి అవకాశం ఇవ్వండి. నిధులు పెద్దమొత్తంలో వెచ్చించి అభివృద్ధిలో కుప్పాన్ని అగ్రపథంలో ఉండేలా చేస్తాను.

# జగనన్న వెంటే జనం

- కూటమి అభ్యర్థులకు ఓటమి తథ్యం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ



స్థానిక నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం చేస్తున్న పావనీగౌడ

**పెద్దపంజాణి:** ఎన్ని పార్టీలు ఏకమైనా జనం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ అన్నారు. శనివారం మండలంలోని అప్పినపల్లెలో ఆమె పలమనేరు సూపర్ బజార్ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మరోసారి ఎన్నికల్లో పట్టం కట్టాలని కోరారు. మూడు పార్టీలు జతకట్టి, చెబుతున్న మోసపూరిత హామీలను ఎవరూ నమ్మరాదని, ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుష్మకీర్తి, సర్పంచ్ ధనంజయ, ఎంపీటీసీ చంద్రారెడ్డి, పార్టీ నాయకులు రాజారెడ్డి, కుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు



తీర్థంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీ రెడ్డెప్ప

- మరోసారి వైఎస్సార్ సీపీని ఆశీర్వదించండి
- ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప అభ్యర్థన

**బైరెడ్డిపల్లి:** ప్రజలకు మంచి చేసే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చిత్తూరు వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి ఎన్.రెడ్డెప్ప అన్నారు. మండలంలోని తీర్థం సచివాలయ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల పరిపాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిరుపేదలకు అందించిన సంక్షేమ పథకాలను కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలు కోరుకుంటున్నది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అమూల్యమైన ఓట్లను ఫ్యాన్‌గుర్తుకు వేసి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతమ్మ, ఎంపీటీసీ రవీంద్రమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు కేశవులు, మునేగౌడు, ప్రవీణ్‌కుమార్, బాలాజీ, శ్రీనివాసులు, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఇలాఖాలో పంపకాల జోరు!

- పంపిణీ, ప్రలోభాల్లో పచ్చ తమ్ముళ్లు బిజీ బిజీ
- ఓటుకు రూ.2 వేలు పంపిణీ చేస్తున్న టీడీపీ
- గ్రూపు లీడర్లు, అంగన్‌వాడీలకు చీరలు
- గ్రామాల్లో యువతకు నిత్యం మందు..విందు
- వైఎస్సార్‌సీపీ నాయకులు సైలెంట్‌గా ఉండేందుకు క్యాష్ ఆఫర్!



**పలమనేరు:** పలమనేరు నియోజకవర్గంలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మాజీమంత్రి అమరనాథ రెడ్డి నగదు పంపిణీకి తెరలేపారు. ఇప్పటికే గ్రామాల్లో ఓటుకు రూ.2వేలు పంపిణీ చేస్తున్నారు. మరోవైపు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు కన్నడ మద్యం చేరినట్టు తెలుస్తోంది.కొన్ని చోట్ల ఇప్పటికే మద్యం పంపకాలు జోరందుకున్నట్టు సమాచారం. ఇదికాక గ్రూపు లీడర్లు, సంఘమిత్రలు, అంగన్‌వాడీలకు ఇప్పటికే చీరలను పంచినట్టు తెలిసింది. శనివారం సాయంత్రం ప్రచారాల పర్వం ముగియడంతో రాత్రికి రాత్రే పంపకాలకు పూనుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఎలాగైనా ఓటర్లను ప్రలోభపెట్టి లబ్ధి పొందాలని స్కెచ్ వేశారు.

**వైఎస్సార్‌సీపీ నాయకులే టార్గెట్**

నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీకి చెందిన కొందరు కీలక నేతలను డబ్బుతో కొనేందుకు పచ్చ తమ్ముళ్లు గాలం వేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే పెద్దపంజాణికి చెందిన ఓ వైఎస్సార్‌సీపీ నేతను గాలం వేసి భారీగానే ముట్టజెప్పినట్టు చర్చ నడుస్తోంది. టీడీపీకి చెందిన స్పెషల్ టీం అసంతృప్తిగా ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులు జాబితా తయారు చేసుకుని రాత్రిపూట వాళ్ల ఇంటికి వెళ్లి ప్రలోభాలకు గురి చేస్తున్నట్టు సమాచారం. ఒక్కో వ్యక్తిని రూ.10 లక్షలిస్తామంటూ చేతిలో రూ.50వేలు అడ్వాన్ ఇస్తున్నట్టు తెలిసింది. ఇప్పటికే గుట్టుచప్పుడు కాకుండా కొందరిని సైలెంట్‌గా ఉంటే చాలంటూ నగదు కుమ్మరించినట్టు తెలిసింది.

**వైఎస్సార్‌సీపీ ఏజెంట్లకు వల**

నియోజకవర్గంలోని అన్ని బూత్‌లలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్ల వివరాలను తీసుకున్న టీడీపీ నాయకులు వారిని ప్రలోభపెట్టి, భారీగా నగదు ఇచ్చి తమకు అనుకూలంగా తిప్పుకునేందుకు యత్నిస్తున్నట్టు భోగట్టా. ఇక్కట ఓటు ఉండి బెంగళూరులో ఉంటున్న వారికి ప్రత్యేక బస్సులను సిద్ధం చేసినట్టు తెలిసింది. ఇతర ప్రాంతాల్లో ఉన్నవారికి ప్రయాణపు ఖర్చులను సైతం భరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిసింది. అలాగే, కాంగ్రెస్ అభ్యర్థికి లోపాయికారీగా మద్దతు ఇచ్చి, వైఎస్సార్ సీపీ ఓట్లను చీల్చి, లబ్ధి పొందాలని చూస్తున్నా అధికార పార్టీ పాలనలో ప్రజలకు అర్హతే ప్రామాణికంగా అందిన సంక్షేమ ఫలాలు, చేసిన అభివృద్ధి పనుల వల్ల ఓటర్లు మళ్లీ వైఎస్సార్ సీపీ వైపే మొగ్గు చూపుతున్నట్టు సర్వేలలో తేలడంతో టీడీపీ నేతలకు దిక్కుతోచడం లేదు.

# పలమనేరు అభివృద్ధికి ఏం చేస్తానంటే..!

- ఎమ్మెల్యే వెంకటేగౌడ

**పలమనేరు:** ఈ ఐదేళ్లలో ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన ప్రజలకోసం చాలా పనులు చేశామని ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. ముఖ్యంగా గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి నాలుగుసార్లు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించినట్లు చెప్పారు. సోమవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఇప్పటివరకు చేసింది, మరోసారి గెలిపిస్తే చేయబోయే వాటికి గురించి తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో 70శాతం గ్రామాలకు తారురోడ్లు వేసినట్లు తెలిపారు. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి రూ. 2,636 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. మరోసారి ఎన్నికల్లో ఆశీర్వదిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు.



**నేనే ఎమ్మెల్యే అయితే..**

- హంద్రీ–నీవా నీటిని పలమనేరుకు తీసుకొచ్చి పట్టణంలో శాశ్వతంగా తాగునీటి సమస్యను అరికడతాం.
- ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న గంగనశిరసు, కైగల్ రిజర్వాయర్ పనులు చేపడతాం.
- నియోజకవర్గంలోని తమిళనాడుకు వెళ్లే సరిహద్దు రోడ్లను ఇప్పటికే మన రాష్ట్రంలో వేశాం. అయితే తమిళనాడు ప్రభుత్వం ద్వారా రెండు రాష్ట్రాల మధ్య వాహన రాకపోకలను చేయిస్తాం.
- ఐటీ కంపెనీల నిర్వాహకులతో మాట్లాడి పలమనేరులో సాఫ్ట్‌వేర్ పరిశ్రమ పెట్టిస్తా.
- అర్హతలుండి సాంకేతిక కారణాలతో పక్కా ఇళ్లు రానివారికి ఇళ్లను మంజూరు చేయిస్తా.
- నియోజకవర్గంలోని ప్రధాన కులాలకు కమ్యూనిటీ భవనాలను నిర్మించేందుకు చొరవ చూపుతా.
- పట్టణ సమీపంలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటా.
- నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటా.

# నాటి తప్పిదాలే...అమర్‌కు శాపాలు!

- మైనారిటీలు మరవని పంది ఘటన
- అమర్ పార్టీలు మారడాన్ని ఇప్పటికీ సహించని జనం
- నిజమైన టీడీపీ నాయకులకు పొగబెట్టి వదిలించుకున్నారు
- మంత్రి పదవితో కోట్లు సంపాదించుకున్న వైనం
- మాజీమంత్రి ఇలాఖాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ బౌల్డ్

**పలమనేరు:** నియోజకవర్గాల పునర్విభజన జరిగి పలమనేరు నియోజకవర్గంలోకి మాజీమంత్రి అమరనాథ రెడ్డి కాలు పెట్టాక రాజకీయంగా చోటుచేసుకున్న పలు పరిణామాలు ప్రస్తు ఎన్నికల్లో ఆయనకు శాపాలుగా మారునున్నాయంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మంత్రిగా ఉన్నప్పుడు తాను పలమనేరు అభివృద్ధికి కోట్లు వెచ్చించానని చెబుతున్నా క్షేత్రస్థాయిలో ప్రజలు మాత్రం ఆయనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అలాగే అధికారంలో ఉన్నప్పుడు చేసిన అక్రమాలు, పార్టీలో నిజమైన టీడీపీ నాయకులకు సముచిత స్థానం ఇవ్వకపోవడంతో వారంతా టీడీపీకి గుడ్‌బై చెప్పి వైఎస్సార్ సీపీలో చేరడంతో అమర్ స్వయంకృతాపరాధమేనని చెప్పాలి.

**మైనారిటీలు మరచిపోని చేదు ఘటన**

గతంలో మాజీమంత్రికి కుడి భుజంలా వ్యవహరించిన వ్యక్తి ముస్లిం మనోభావాలను దెబ్బతీసేలా పందిని కట్టి వేలాడదీసిన ఘటనను మైనారిటీలు ఇప్పటికీ మరచిపోలేదు. అలాంటి వ్యక్తికి మాజీ మంత్రి అతి ప్రాముఖ్యనివ్వడాన్ని మైనారిటీలు గమనిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మాజీ మంత్రికి ఇది కూడా ఓ శాపంలా మారడం ఖాయమని తెలుస్తోంది. దీనికితోడు బీజేపీతో జతకట్టిన టీడీపీకి ముస్లిం రిజర్వేషన్ల రద్దు అంశంపై పెద్ద తలనొప్పిగా మారింది. ఇప్పుడు ఉమ్మడి కూటమి అంటేనే ముస్లిం మైనారిటీలు మండిపడుతున్నారు.

**నిజమైన టీడీపీ నేతలు ఖాళీ**

మూడు దశాబ్దాలుగా పార్టీకోసం నిజాయితీగా పనిచేసిన నాయకులు అమర్ రాకతో తమ ప్రాభవం కోల్పోయారు. కేవలం ఆయనతో పాటు పార్టీలోకి వచ్చిన వారికే పనులు, పవర్ దక్కడంతో సీనియర్‌లే సహించలేదు. ఫలితంగా పలమనేరు మాజీ ఎంపీపీ రాజేంద్రన్, గతంలో అమరనాథ రెడ్డికి ప్రత్యర్థిగా పోటీచేసిన సుభాష్ చంద్రబోస్ పార్టీకి దూరమై ఇటీవలే వైఎస్సార్‌సీపీలో చేరి మాజీమంత్రి అక్రమాలను ఎండగడుతున్నారు. తాజాగా బైరెడ్డిపల్లె మాజీ ఎంపీపీ లక్కనపల్లి శ్రీనివాసులు రెడ్డి సైతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ చేరారు. దీంతో నియోజకవర్గంలో టీడీపీకి పెద్ద షాక్ తగిలింది. వీరి ప్రభావం ఈ ఎన్నికల్లో స్పష్టంగా అమర్‌కు శాపం కానుంది.

**అక్రమాల మరక**

వైఎస్సార్ సీపీలో ఎమ్మెల్యేగా గెలిచి, టీడీపీలోకి జంప్ అయి మంత్రి పదవి దక్కాక అమర్ ఆయన వర్గీయుల దోపిడీ, అక్రమాలు పెచ్చుమీరాయనే ఆరోపనణ లేకపోలేదు. మంత్రి పేరుచెప్పుకుని పచ్చతమ్ముళ్లు, మంత్రి బంధువులమంటూ కొందరు ఇక్కడ దోచేశారు. ఇసుక తవ్వకాలు, గ్రానైట్, నీరు–చెట్టులో చెరువు పనులు, పరిశ్రమలకు స్థలాల కేటాయింపులో కమీషన్లు, అధికారుల బదిలీల్లో జోక్యం..ఇలా చెప్పుకుంటేపోతే కోకొల్లలు. వీటిపై టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులే దుమ్మెత్తి పోస్తున్నారు.

**టీడీపీ మునిగిపోయే నౌక**

పలమనేరు 2009 ముందు టీడీపీకి కంచుకోటలా ఉండేది. మాజీమంత్రి పట్నం సుబ్బయ్య హ్యాట్రిక్ సాధించి 42వేల మెజారిటీ సాధించారు. ఆపై స్వయంకృతాపరాధంతో ఓటమి చవిచూశారు. 2009లో ఇదే అమరనాథ రెడ్డి టీడీపీ అభ్యర్థిగా రెడ్డెప్ప రెడ్డిపై గెలిచే నాటికి టీడీపీ మెజారిటీ 12వేలకు పడిపోయింది. ఆపై 2014 ఎన్నికల నాటికి అమర్ టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరి కేవలం 2వేల మెజారిటీ సాధించారు. మళ్లీ ఆయన టీడీపీలోకి వెళ్లి మంత్రి పదవిని పొంది 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా వైఎస్సార్ సీపీ నుంచి సాధారణ వ్యక్తి వెంకటేగౌడపై పోటీచేసి 33వేల ఓట్లతో చిత్తయ్యారు. అమరనాథరెడ్డి పలమనేరుకు వచ్చేనాటికి టీడీపీకి మెజారిటీ 42వేలుండగా 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 33వేల మెజారిటీ వచ్చిందంటే టీడీపీ పరిస్థితి ఏమిటనేది అర్థం చేసుకోవచ్చు.

**స్థానిక సంస్థల్లో ఘోర పరాభవాలు**

నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎంపీపీ, జెడ్పీటీసీలన్నీ వైఎస్సార్‌సీపీనే కైవసం చేసుకుంది. మొత్తం 90 సర్పంచుల్లో రెండు మినహా మొత్తం వైఎస్సార్‌సీపీనే దక్కించుకుంది. పలమనేరు మున్సిపాలిటీ ఆవిర్భావం నుంచి సైతం ఇంతవరకు టీడీపీ బోణీ చేయలేదు. నియోజకవర్గంలో టీడీపీ నౌక మునిపోయే నౌకలా మారిందని, దీనికి కారణం మాజీమంత్రేనని ఆపార్టీ నేతలు వాపోతున్నారు. గతంలో మాజీమంత్రి చేసిన పాపాలే ఇప్పుడు ఆయనకు శాపంలా మారాయనే మాట ఆ పార్టీలోనే వినిపిస్తోంది.

## క్లుప్తంగా

### ఇన్‌చార్జ్ ఎస్ఐగా షేక్‌షావలి



సదుం: ఇన్‌చార్జ్ ఎస్ఐగా షేక్‌షావలి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన చిత్తూరు వన్‌టౌన్ నుంచి ఇక్కడికి వచ్చారు. ఎన్నికల నేపథ్యంలో ఇన్‌చార్జ్ ఎస్ఐగా నియమించినట్లు ఆయన చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు



మాట్లాడుతున్న సీఐ సుదర్శనప్రసాద్

పూతలపట్టు: ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ సుదర్శనప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన సాక్షితో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ బూత్ సమీపంలో ఎలాంటి ప్రచారం చేయకూడదన్నారు. పోలింగ్ బూత్‌లో ఎన్నికల అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

### గోసంరక్షణ ట్రస్ట్‌కు రూ.1,00,116 విరాళం



నగదు అందజేస్తున్న దాత

కాణిపాకం: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి గోసంరక్షణ ట్రస్టుకు బెంగళూరుకు చెందిన నరేష్‌కుమార్ రూ.1,00,116 విరాళం అందజేశారు. నగదును ఆలయ అధికారులకు శనివరం అందజేశారు. ఆలయ అధికారులు స్వామి దర్శనభాగ్యం కల్పించి వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.

### కాణిపాకంలో భక్తుల రద్దీ



క్యూలో వేచివున్న భక్తులు

కాణిపాకం: కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. క్యూలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు భారీగా బారులు తీరి క్యూలో వేచివుండి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు ఇబ్బంది లేకుండా స్వామి దర్శనభాగ్యం కల్పించారు.

### మద్యం కోసం బారులు



మద్యం కోసం వేచివున్న మందుబాబులు

పూతలపట్టు: మద్యం దుకాణం వద్ద మందుబాబులు బారులు తీరారు. ఎన్నికల నిబంధనలలో భాగంగా శనివారం మధ్యాహ్నానికి మద్యం దుకాణాలు బంద్ చేయడంతో, ఉదయం నుంచే మందుబాబులు దుకాణాల ముందు ప్రదక్షిణలు చేస్తున్నారు. మందు దొరుకుతుందో లేదో అని నువ్వానేనాని పోటీ పడ్డారు. ఎన్నికల అనంతరం మంగళవారం నుంచి యథావిధిగా మద్యం దుకాణాలు తెరిచి వుంటాయని సిబ్బంది తెలిపారు.

### లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

పుంగనూరు: మండలంలోని ఏడూరు గ్రామ సమీపంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు నటరాజస్వామి ఆధ్వర్యంలో హోమాలు నిర్వహించి, పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

### అద్దె మనుషులతో ఆర్భాటం

సదుం: మండల కేంద్రంలో బీసీవై పార్టీ అభ్యర్థి రామచంద్ర యాదవ్ శనివారం ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. బయట ప్రాంతాల నుంచి వచ్చిన అద్దె మనుషులతో నానా ఆర్భాటం చేశారు. స్థానికులు ఎవరూ ఆయన ర్యాలీని పట్టించుకోలేదు. బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారు.

# సంక్షేమ ప్రదాతను గెలిపిద్దాం

- ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం
- కూటమి మాయమాటలు నమ్మి మోసపోవద్దు
- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్



కాణిపాకంలో అభివాదం చేస్తున్న సునీల్‌కుమార్

ఐరాల: సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. అగరంపల్లె, కాణిపాకం గ్రామాల్లో చివరి రోజైన శనివారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సునీల్‌కుమార్‌కు స్థానిక నేతలు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్న జగనన్న పాలనతో పేదల జీవితాలు మెరుగుపడ్డాయన్నారు. చంద్రబాబు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా, జగనన్న రథచక్రాల కింద నలిగిపోక తప్పదని స్పష్టం చేశారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు. మళ్లీ చంద్రబాబు ప్రజలను వంచించేందుకు సూపర్ సిక్స్‌తో ముందుకొస్తున్నాడన్నారు. అందరూ అప్రమత్తంగా ఉండలన్నారు. ఫ్యాన్ గెలిస్తే పేదలు గెలిచినట్లే అని తెలిపారు. ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో ఐరాల, తవణంపల్లె, పూతలపట్టు మండలాల కన్వీనర్లు చంద్రశేఖర్‌రెడ్డి, హరిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, ఎంపీపీలు ప్రతాప్ సుందర్‌రాయల్‌రెడ్డి, కుమారి, నియోజకవర్గ పరిశీలకులు మోహన్‌రెడ్డి, కాణిపాకం మాజీ ఈఓ కేశవులు, మాజీ సర్పంచ్ గోపినాథ్, మహిళ, శిశు సంక్షేమ శాఖ రాయలసీమ చైర్మన్ శైలజ, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దేవేంద్రరెడ్డి, జెడ్పీటీసీ సుచిత్ర, పార్టీ నేతలు చిన్నారెడ్డి, జగన్నాథరెడ్డి, చరణ్‌రెడ్డి, సుధీర్, రమాదేవి, రవిచంద్రారెడ్డి, జీవరత్నంరెడ్డి, గురు ప్రకాష్ రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



అగరంపల్లెలో డాక్టర్ సునీల్‌కుమార్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న శైలజ

## మెరుగైన వైద్యసేవలు అందించాలి



తుంబకుప్పం పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ ప్రభావతిదేవి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతిదేవి

బంగారుపాళెం: ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు సిబ్బంది మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతిదేవి సూచించారు. శనివారం మండలంలోని తుంబకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో పలు రికార్డులు పరిశీలించారు. సిబ్బంది హాజరుపై ఆరాతీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భవతులకు సుఖ ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ప్రజా ఆరోగ్యంపై డాక్టర్లు, సిబ్బంది ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ ద్వారా జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై సిబ్బందితో సమీక్షించారు. జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్, పీహెచ్‌సీ డాక్టర్లు లోహిత్ చెంగల్రాయన్, లోకేష్, హోమియో వైద్యాధికారి డాక్టర్ సెల్వరాజ్ పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుందాం



బంగారుపాళెం: తగ్గువారిపల్లెలో నేతల ప్రచారం

పూతలపట్టు: జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. స్థానికంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో రేపు జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీల్‌కుమార్, ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్పను గెలిపించాలని కోరారు. సర్పంచ్ మాసిలామణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, నేత జగదీశ్వర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ ఖాదర్‌వల్లి పాల్గొన్నారు.

**తవణంపల్లెలో..**

తవణంపల్లె: మండలంలోని సాధారణ ఎన్నికల ప్రచారం శనివారంతో ముగిసింది. మండలంలో ప్రధాన పార్టీలు వైఎస్సార్‌సీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీకి మంచి పట్టు ఉన్న తవణంపల్లె మండలంలో పార్టీ నాయకులు సహకారంతో పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప గడపగడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని విస్తృతంగా తిరిగి ప్రచారం చేశారు. పూతలపట్టు నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి జి.ప్రకాష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు హరిరెడ్డి, మండల ఎంపీపీ ప్రతాప్‌సుందరరాయల్‌రెడ్డి నేతృత్వంలో చేసిన ప్రచారం ముగిసింది.

**బంగారుపాళెంలో..**

బంగారుపాళెం: మండలంలోని గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో పార్టీ శ్రేణులు, బృహసారథులు, సచివాలయ కన్వీనర్లు వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేశారు. పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్, చిత్తూరు ఎంపీ రెడ్డెప్పను గెలిపించాలని అభ్యర్థించారు.

**కాణిపాకంలో ..**

కాణిపాకం: కాణిపాకంలో శనివారం వైఎస్సార్‌సీపీ నేతలు ఎన్నికల ప్రచారాన్ని అట్టహాసంగా నిర్వహించారు. బహిరంగ సభకు ముందు వైఎస్సార్‌సీపీ నాయకులు బీఎంఆర్ మోహన్‌రెడ్డి, కాణిపాకం దేవస్థానం చైర్మన్ మోహన్‌రెడ్డి, కన్వీనర్ బుజ్జిరెడ్డి, మాజీ చైర్మన్ జగన్నాథరెడ్డి, నేతలు చరణ్‌రెడ్డి, కేశవులు, గోపినాథ్, అగరంపల్లి యువత కలిసి ప్రచారం చేశారు. అనంతరం కాణిపాకం నుంచి అగరంపల్లి వరకు ర్యాలీ చేశారు.



పూతలపట్టులో నేతల ప్రచారం



కాణిపాకంలో ర్యాలీ చేస్తున్న నేతలు

## ఎన్నికల సిబ్బంది కోసం బస్సులు

పలమనేరు: ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది కోసం పలమనేరు ఆర్టీసీ డిపో నుంచి నేటి ఉదయం నాలుగు గంటల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరుతున్నట్టు స్థానిక అసిస్టెంట్ డీఎం దినేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నేటి ఉదయం ఇక్కడి నుంచి 4 గంటలకు నగరికి 2బస్సులు, ఉదయం 5 గంటలకు గంగాధరనెల్లూరుకు 8 బస్సులు, 5.30 గంటలకు పూతలపట్టుకు 7 బస్సులు, ఉదయం ఆరు గంటలకు కుప్పానికి 5 బస్సులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వివరాల కోసం 7382877981 నంబరును సంప్రదించాలని అందులో సూచించారు.

## ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి



మేనిఫెస్టోను ఆవిష్కరిస్తున్న నేతలు

పలమనేరు: నాణ్యమైన ఉచిత విద్య, ఉచిత వైద్యం ఉపాధి, ఉద్యోగాలు, రైతులు, చేతివృత్తులను కాపడేలా రాజకీయపార్టీలు తమ వైఖరిని తెలియజేయాలని రాజకీయపార్టీలను స్థానిక జేవీవీ కోరింది. ఆమేరకు జనవిజ్ఞాన వేదిక పీపుల్స్ మేనిఫెస్టోను శనివారం ఆవిష్కరించారు. ప్రజలకు మేలు చేసేపార్టీలకే ఓటేయాలని ఈ విషయంలో ఓటర్లు బాగా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. జేవీస్ నాయకులు యుగంధర్‌బాబు, గిరిధర్‌మూర్తి, సీతారామయ్య, చైతన్య, సుదర్శనాచారి పాల్గొన్నారు.

# ఓటు వినియోగంపై ర్యాలీ



ద్విచక్రవాహన ర్యాలీలో కమిషనర్ అరుణ, ఉద్యోగులు

చిత్తూరు అర్బన్: భారతదేశ ప్రజాస్వామ్యపు పండుగలో ఓటర్లంతా తరలివచ్చి ఓటు వేయాలని చిత్తూరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటర్లంతా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ చిత్తూరు కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ, సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, మే 13న జరిగే ఎన్నికల్లో వీలైనంత ఎక్కువ పోలింగ్ శాతం నమోదు కావాలని చెప్పారు. గత ఎన్నికల్లో పట్టణ ప్రాంతంలో పోలింగ్ శాతం తక్కువ ఉందని, ఈ ఎన్నికల్లో గరిష్ట స్థాయిలో పోలింగ్ శాతం నమోదు అయ్యేలా ఓటర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. కమిషనర్ ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ ర్యాలీని ముందుకు నడిపించారు. ఓటు హక్కు ఆవశ్యకత, ప్రాధాన్యతను వివరిస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నగరపాలక ఉద్యోగులు, వార్డు కార్యదర్శులు నగరంలో మహావీర్ వంతెన మీదుగా గాంధీ కూడలి, ఎమ్మెస్సార్ సర్కిల్, దర్గా సర్కిల్, గిరింపేట సర్కిల్ నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వార్డు సచివాలయాల పరిధిలో స్థానిక వార్డు కార్యదర్శులు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామకృష్ణుడు, ప్రజారోగ్యశాఖ అధికారి డా.అనిల్ కుమార్ నాయక్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, నరసింహ, ఉద్యోగులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు

## శనీశ్వరస్వామికి తైలాభిషేకం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా తైలాభిషేకం చేశారు. అనంతరం విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో శనీశ్వరస్వామి

## మాజీ మంత్రి ఇలాఖాలో పంపకాల జోరు!

- పంపిణీ, ప్రలోభాల్లో పచ్చ తమ్ముళ్లు బిజీ బిజీ
- ఓటుకు రూ.2 వేలు పంపిణీ చేస్తున్న టీడీపీ
- గ్రూపు లీడర్లు, అంగన్‌వాడీలకు చీరలు
- గ్రామాల్లో యువతకు నిత్యం మందు..విందు
- వైఎస్సార్‌సీపీ నాయకులు సైలెంట్‌గా ఉండేందుకు క్యాష్ ఆఫర్!



పలమనేరు: పలమనేరు నియోజకవర్గంలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మాజీ మంత్రి అమరనాథరెడ్డి నగదు పంపిణీకి తెరలేపారు. ఇప్పటికే గ్రామాల్లో ఓటుకు రూ.2వేలు పంపిణీ చేస్తున్నారు. మరోవైపు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు కన్నడ మద్యం చేరినట్టు తెలుస్తోంది.కొన్ని చోట్ల ఇప్పటికే మద్యం పంపకాలు జోరందుకున్నట్టు సమాచారం. ఇదికాక గ్రూపు లీడర్లు, సంఘమిత్రలు, అంగన్‌వాడీలకు ఇప్పటికే చీరలను పంచినట్టు తెలిసింది. శనివారం సాయంత్రం ప్రచారాల పర్వం ముగియడంతో రాత్రికి రాత్రే పంపకాలకు పూనుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఎలాగైనా ఓటర్లను ప్రలోభపెట్టి లబ్ధి పొందాలని స్కెచ్ వేశారు.

**వైఎస్సార్‌సీపీ నాయకులే టార్గెట్**

నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీకి చెందిన కొందరు కీలక నేతలను డబ్బుతో కొనేందుకు పచ్చ తమ్ముళ్లు గాలం వేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే పెద్దపంజాణికి చెందిన ఓ వైఎస్సార్‌సీపీ నేతను గాలం వేసి భారీగానే ముట్టజెప్పినట్టు చర్చ నడుస్తోంది. టీడీపీకి చెందిన స్పెషల్ టీం అసంతృప్తిగా ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులు జాబితా తయారు చేసుకుని రాత్రిపూట వాళ్ల ఇంటికి వెళ్లి ప్రలోభాలకు గురి చేస్తున్నట్టు సమాచారం. ఒక్కో వ్యక్తిని రూ.10 లక్షలిస్తామంటూ చేతిలో రూ.50వేలు అడ్వాన్ ఇస్తున్నట్టు తెలిసింది. ఇప్పటికే గుట్టుచప్పుడు కాకుండా కొందరిని సైలెంట్‌గా ఉంటే చాలంటూ నగదు కుమ్మరించినట్టు తెలిసింది.

**వైఎస్సార్‌సీపీ ఏజెంట్లకు వల**

నియోజకవర్గంలోని అన్ని బూత్‌లలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్ల వివరాలను తీసుకున్న టీడీపీ నాయకులు వారిని ప్రలోభపెట్టి, భారీగా నగదు ఇచ్చి తమకు అనుకూలంగా తిప్పుకునేందుకు యత్నిస్తున్నట్టు భోగట్టా. ఇక్కట ఓటు ఉండి బెంగళూరులో ఉంటున్న వారికి ప్రత్యేక బస్సులను సిద్ధం చేసినట్టు తెలిసింది. ఇతర ప్రాంతాల్లో ఉన్నవారికి ప్రయాణపు ఖర్చులను సైతం భరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిసింది. అలాగే, కాంగ్రెస్ అభ్యర్థికి లోపాయికారీగా మద్దతు ఇచ్చి, వైఎస్సార్ సీపీ ఓట్లను చీల్చి, లబ్ధి పొందాలని చూస్తున్నా అధికార పార్టీ పాలనలో ప్రజలకు అర్హతే ప్రామాణికంగా అందిన సంక్షేమ ఫలాలు, చేసిన అభివృద్ధి పనుల వల్ల ఓటర్లు మళ్లీ వైఎస్సార్ సీపీ వైపే మొగ్గు చూపుతున్నట్టు సర్వేలలో తేలడంతో టీడీపీ నేతలకు దిక్కుతోచడం లేదు.

# ముగిసిన ప్రచార పర్వం



పుంగనూరులో అమ్ము, షామీర్



చౌడేపల్లెలో మిద్దింటి కిషోర్‌బాబు, రాధాకృష్ణ

- చివరిరోజు జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

పుంగనూరు: సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి రెండవ సారి ముఖ్యమంత్రిగా జగనన్నను సీఎం చేయాలని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. శనివారం పట్టణంలో మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా కౌన్సిలర్ జయభారతితో కలిసి ఈవీఎంలపై అవగాహన కల్పించారు. అలాగే సీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్ షరీఫ్, కౌన్సిలర్ కిజర్‌ఖాన్, సల్మా కలిసి ప్రచారం చేశారు. బలిజ సంఘ నాయకులు, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్తంశెట్టి విశ్వనాథ్, కౌన్సిలర్ నరసింహులు, నేతలు డాక్టర్ ప్రభాకర్, నానబాల గణేష్, తుంగా మంజునాథ్, రాయల జగదీష్, మాగాండ్లపల్లి ప్రభాకర్ ప్రచారం చేశారు. ఆవుల అమరేంద్ర, కౌన్సిలర్ పద్మావతీ ఆధ్వర్యంలో మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, మైనార్టీల నేత షామీర్ ఆధ్వర్యంలో ఈవీఎంలపై ఇంటింట అవగాహన కల్పించారు. అలాగే కౌన్సిలర్లు పూలత్యాగరాజు, అర్షద్‌అలి, సాజిదాబేగం, కమలమ్మ, కాంతమ్మ, గంగులమ్మ, మమత, సుప్రియ, నయాంతాజ్, రాఘవేంద్ర, ఆదిలక్ష్మి, రెడ్డెమ్మ, రేష్మ, కాళిదాసు, జెపి.యాదవ్, నటరాజ, భారతి, కమలమ్మ వార్డుల్లో ప్రచారం చేశారు. ముస్లిం నాయకురాలు రహత్‌జాన్, జరీన్ తాజ్ ఇంటింటా ప్రచారం చేశారు. కరపత్రాలు ఇచ్చి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి వెంకటమిథున్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.

**పులిచెర్లలో..**

పులిచెర్ల(కల్లూరు): మంగళంపేటలో నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ ముర్వత్‌బాషా, నాగరాజప్రసాద్, మధు, జాఫర్ హుస్సేన్, రాయల్‌మోహన్, శ్రీనివాసులు రెడ్డి, కలాం పాల్గొన్నారు.

**చౌడేపల్లెలో..**

చౌడేపల్లె: ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపిద్దామని ఆ పార్టీ రాజంపేట, చిత్తూరు పార్లమెంట్ సెగ్మెంట్‌ల యూత్ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్‌బాబు ఓటర్లను అభ్యర్థించారు. శనివారం చౌడేపల్లెలో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచారంలో జేసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, రాధాకృష్ణ, అండే రాజన్న, సర్పంచ్ వరుణ్, ఎంపీటీసీ రూపారేఖ, ఉప సర్పంచ్ అల్తాఫ్, నేతలు మంజునాథ్, భాస్కర్, ఆప్తాబ్, రామూర్తి, మురళి పాల్గొన్నారు.



పుంగనూరు ఫక్రుద్దీన్‌షరీఫ్, కౌన్సిలర్ కిజర్‌ఖాన్ ప్రచారం



పుంగనూరులో ఈవీఎంపై అవగాహన విశ్వనాథ్, నరసింహులు





పుంగనూరులో మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కౌన్సిలర్ జయభారతి, పులిచెర్ల(కల్లూరు): మంగళంపేటలో నేతల ప్రచారం